# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతిపత్రం అందజేసిన సీనియర్ సిటీజన్స్.



జగిత్యాల జులై 17 (వుదయం ప్రతినిధి) సీనియర్ సిటీజన్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సీనియర్ సిటీజన్స్ వికలాంగుల సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ కు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ జిల్లా ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు గురువారం ధర్మపురి లో మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రికి పుష్పగుచ్ఛం అందించి పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు సీనియర్ సిటీజన్స్ గుర్తింపు కార్డుల జారీని పునరుద్ధరించాలని సీనియర్ సిటీజన్స్ హక్కులకు భంగం కల్గిస్తున్న జీఓ 40 ని రద్దు చేయించాలని కోటి రూపాయల నిధులు మంజూరు అయిన వృద్ధాశ్రమ నిర్మాణం ను వెంటనే పూర్తి చేయించాలని డే కేర్ సెంటర్ నిర్వహణను తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖకు అప్పగించాలని మంత్రిని కోరారు ఈకార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఉపాధ్యక్షులు పిసి హన్మంత రెడ్డి ఎండి యాకూబ్ కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వెల్ముల ప్రకాశరావు ఎండి జాఫర్ మహిళా నేతలు బొబ్బటి కరుణ విజయలక్ష్మి జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు

# నూతన అధ్యక్షున్ని సన్మానించిన రెవిన్యూ ఉద్యోగులు.



జగిత్యాల జులై 17 (వుదయం ప్రతినిధి) తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన శ్రీనివాసరావు ను టి రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయ ఆవరణలో శ్రీనివాసరావు ను ఆహ్వానించిన ఆశాఖ రాష్ట్ర కమిటీ బాద్యులు గండ్ర రాజేందర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షులు గాలిపెల్లి ఆనంద్ కుమార్ ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య ఉపాధ్యక్షురాలు అర్చన కుమారి అసోసియేట్-1 అధ్యక్షులు కట్ట విష్ణు అసోసియేట్ - 2 అధ్యక్షులు ధూస రాజశేఖర్, అరనైజింగ్ కార్యదర్శి రాజేందరావు క్యాషియర్ నరేందర్ ప్రచార కార్యదర్శి పంగ రాజేశం నాయబ్ తహసీల్దార్ తిరుపతి నాయక్ గిర్ధవార్ వినయ్ సీనియర్ సహాయకులు భాస్కర్ లు శాలువా కప్పి తమ శాఖ డైరీని అందించి సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ మీడియా జర్నలిస్టులు ఉద్యోగుల సమన్వయం ప్రజలకు ఎంతో ప్రయోజనం అన్నారు రెవిన్యూ శాఖ కొత్త కొత్త నిర్ణయాలను ప్రయోజనాలను మీడియా ద్వారా ప్రజలకు చేరవేసి వాటి ఫలితాలను పొందేలా జర్నలిస్ట్ లు రెవిన్యూ ఉద్యోగుల సేవలు ప్రజలకు అవసరమన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు.

**-పోలీసుల ప్రత్యేక చర్య.**



జగిత్యాల జులై 17 (వుదయం ప్రతినిధి) జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణనే లక్ష్యంగా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సురక్షిత ప్రయాణం అనే కార్యక్రమంలో బాగంగా జగిత్యాల పట్టణంలోని నటరాజ్ థియేటర్ రోడ్డు నుండి వాహనాలు వచ్చి నేషనల్ హైవే ని కలిసే వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నందున టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ ల ఆధ్వర్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడం జరిగింది ఈ చర్య వల్ల అధిక వేగంతో వస్తున్న వాహనాలు నియంత్రణలోకి వచ్చి ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందన్నారు రోడ్డు ప్రమాదల నివారణలో ప్రజలు కూడా భాగస్వాములై ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదలను నివారిచడంలో కృషి చేయాలని సూచించారు రోడ్డు ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తీసుకున్న చొరవను స్థానిక ప్రజలు అభినందించారు

# ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన -విద్యార్థులకు బహుమతులు



మధిర జూలై 17 (వుదయం ప్రతినిధి) మదిర డివిజన్ పరిధిలో స్థాయి సమావేశంల సందర్భంగా షెడ్యూల్ కులాల సహాయ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 24,25 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన షేక్ హసీనా 524 ఎస్ సి డిడి జిహెచ్ మధిర, పి.వేణు 508 మార్కులు వసతిగృహం వైరా మొదటి బహుమతిగా 2,016/-రెండో బహుమతి కొత్త వెంకటేశ్వరరావు వ్యక్తిగతంగాతండ్రి జ్ఞాపకం కొత్త ముత్తయ్య జ్ఞాపకార్థం 1016/- అందించినారు. వసతి గృహంలలో 100% రిజల్ట్ వచ్చినందుకు హాస్టల్ వార్డెన్ లును సత్కరించినారు. విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలనుఅధిరోహించాలనిఅభినందించారు. జాతీయ అవార్డు తీసుకున్న కొత్త వెంకటేశ్వరరావు ఏఎస్ సిడిఓ ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ధనలక్ష్మి, ఎం.నాగ శివ స్వప్న, పి కృష్ణవేణి, ఎస్.కె హుస్సేన్,జి. వెంకటేశ్వర్లు, ఎన్.కె జానీ బేగం,వి. మారతమ్మ,ఎస్.కె.సలీం,కె శరత్ బాబు, కే అంజిబాబు,కే వెంకటేశ్వర్లు,ఈ కృష్ణశీ రాజు,ఎస్.రాజేశ్వరరావు,కె. ప్రభాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత వీడియో తరగతులు ప్రారంభం.





కోరుట్ల జూలై 17 (వుదయం ప్రతినిధి) కథలాపుర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విద్యా ఫిజిక్స్ వాలా ఆద్వర్యంలో సంయుక్తంగా నిరహిస్తున్న ఉచిత వీడియో తరగతులను కళాశాల గురువారం ప్రారంభించటం జరిగింది ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రదానాచార్యులు కే అచ్యుతరాజు మాట్లాడుతూ పోటీ పరీక్షల కోసం విద్యార్థులకు ఉచిత వీడియో తరగతులను వీక్షించడం వల్ల విద్యార్థులు జేఈఈ నీట్ ఏప్ సెట్ సిఎ ఫౌండేషన్ లా సెట్ వంటి పోటీ పరీక్షలలో కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల చదువు తున్న పేద విద్యార్థులు కూడా ఉత్తమ ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని కావున విద్యార్థులందరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

# బోనాల పండుగ వేడుకలు.



కోరుట్ల జూలై 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో గల గ్లోబల్ హైట్స్ ఈ టెక్నో పాఠశాల గురువారం బోనాల సంబరాలు అంగరంగ వైభవంగా భారతీయ తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే విధంగా బోనాలు పండుగు వేడుకలను నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు పోతరాజు వేషాలతో విద్యార్థిని లు దుర్గామాత నవరూపాల ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గట్ల లక్ష్మీ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ మన హైందవ సనాతన ధర్మ సిద్ధాంతాలను మనం ముందుకు తీసుకెళ్లాల్సిందిగా విద్యార్థుల్లో అవగాహన కల్పించవలసిన అవసరం నేటి సమాజంలో ఎంతగానో ఉందని మన సంస్కృతి సాంప్రదాయాలు సైన్స్ తో మేలవితమైనవి అని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తోపాటు ఉపాధ్యాయుల బృందం పోషకులు పాల్గొన్నారు

# ఎమ్మార్వో ని సన్మానించిన కాంగ్రెస్ నేతలు.



మెట్ పల్లి జూలై 17 (వుదయం విలేఖరి) మెట్పల్లి నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టిన నీత ని బుధవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా రాష్ట్ర కాంగ్రెస్ సేవాదల ప్రధాన కార్యదర్శి అందే మారుతి ఉమ్మడి జిల్లా మత్య కార్మిక డైరెక్టర్ కల్లెడ గంగాధర్ ఎండి జాఫర్ ముద్దాం ప్రశాంత్ కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరించాలి



వరంగల్/రాయపర్తి జూలై 17 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని పదవి విరమణ పొందిన ఉద్యోగులు మండల స్థాయి విశ్రాంత ఉద్యోగులంతా మండల కేంద్రంలో సంఘ అధ్యక్షులు అబ్బోజు రామ్మోహన్ ఆచారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ కమిటీ సమన్వయకర్త రావుల భాస్కరరావు మాట్లాడుతూ పెన్షన్లు అందరికీ రావాల్సిన బకాయిలను సకాలంలో అందించాలని పదవి విరమణ అనంతరం రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. విశ్రాంత ఉద్యోగులు నిరసన తెలియజేయకముందే డి ఏ లను కూడా విడుదల చేయాలని కోరారు .పెన్షనర్లందరికీ ఒకే రకమైన విధానం ఉండేలా చూడాలని సిపిఎస్ ను రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు బిల్లా విజయలక్ష్మి ఉప్పు రామ్మూర్తి పెన్షన్ దారుల సంఘం కార్యదర్శి ఎం డి ఉస్మాన్ చంద్రయ్య శోభారాణి పెన్షన్ దారుల సంఘం సభ్యులందరూ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**-ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం.**

**-కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా**



మెట్ పల్లి జూలై 17 (వుదయం విలేఖరి) పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా అన్నారు టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన చెక్కులను గురువారం లబ్ధిదారులకు అందజేశారు ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా అందజేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా అన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు కోరే రాజకుమార్ ముద్దం ప్రశాంత్ మజ్జు సమీర్ సర్కార్ షోయబ్ తోపిక్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

# న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడం లక్ష్యం.

**-జూనియర్ సివిల్ జడ్జి జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నారం అరుణ్ కుమార్**



కోరుట్ల జూలై 17 (వుదయం ప్రతినిధి) న్యాయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడమే లక్ష్యమని జూనియర్ సివిల్ జడ్జి జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నారం అరుణ్ కుమార్ అన్నారు గురువారం అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోరుట్ల కోర్ట్ హాల్ లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు కోర్టు హాల్ లో జూనియర్ సివిల్ జడ్జి జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నారం అరుణ్ కుమార్ తో కేక్ కట్ చేయించి న్యాయ రంగంలోని వారి సేవలను గుర్తిస్తూ గౌరవ న్యాయమూర్తిని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీపీ ప్రణయ్ లను సన్మానించారు న్యాయ వ్యవస్థ సమాజానికి అండగా నిలుస్తున్న నేపథ్యంలో న్యాయమూర్తులు న్యాయవాదుల సేవలు మననం చేసుకుంటూ న్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం ప్రాముఖ్యత గల విషయమని నిర్వాహకులు పేర్కొన్నారు అంతర్జాతీయంగా న్యాయ పరిరక్షణకు దోహదపడే వ్యక్తులను గౌరవించడం న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడం లక్ష్యంగా అంకితభావంతో పని చేయడం అభినందనీయమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు లయన్స్ క్లబ్ సభ్యులు కోరుట్ల కోర్టు సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి కోశాధికారి నల్ల గంగాధర్ గుంటుక సురేష్ బాబు పోతాని ప్రవీణ్ మంచాల జగన్ గుంటుక మహేష్ కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి సురేష్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు


# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ.!

**-శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి**



వరంగల్/రాయపర్తి జూలై 17 (వుదయం ప్రతినిధి):పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులకుపాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని స్వయంగా రాయపర్తి మండల 38లబ్దిదారులకు 12,04,500 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద అవసరమైన కుటుంబాలకు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించడం ఎంతోసంతోషకరమైన విషయం. ప్రతి ఒక్కరికి ప్రభుత్వంతో నేరుగా సహకారం అందించడానికి ఇది గొప్ప వేదికగా నిలుస్తోంది, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్, బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, డైరెక్టర్ దామోదర్, ఎంపీటీసీ క్లస్టర్ కోఆర్డినేటర్ ఉల్లేంగల నర్సయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఐరెడ్డి ఎల్లారెడ్డి ప్రవీణ్ ,ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్దిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. లబ్దిదారులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచుతూ, ప్రభుత్వానికి , ఎమ్మెల్యే కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# జడ్.పి.హెచ్.ఎస్ మడుపల్లి విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు



మధిర జూలై 17 (వుదయం ప్రతినిధి) అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా పిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి నందు విద్యార్థిని విద్యార్థులకు, ప్రముఖ క్రిమినల్ లాయర్ దేవరపల్లి సుబ్రహ్మణ్యంచే భారత న్యాయ సంహిత,ఫోక్సో, బాల నేరాలు,సైబర్ నేరాలు, ఆర్థిక నగరాలు, మత్తు పదార్థాలు స్మగ్లింగ్ తదితర అంశాలపై సవివరమైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలియక చేసే చిన్న చిన్న పొరపాటుతో ఎంతో విలువైన జీవితాలు నాశనం:అవుతున్నాయని, విద్యార్థులకు చట్టం పట్ల సరైన అవగాహన ఏర్పాటు చేసుకుంటూ తద్వారా భవిష్యత్తులో ఉన్నతమైనటువంటి పౌరులుగా బాధ్యతాయుతమైన జీవితాన్ని ఆనందంగా గడపాలని లాయర్ సుబ్రహ్మణ్యం విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఎంతో విలువైన బాల్యాన్ని ఆహ్లాదకరంగా అనుభవించాలి తప్ప చిన్న చిన్న పొరపాట్లు తెలిసి తెలియక చేసి , తల్లిదండ్రులకు తలవొంపులు తేవద్దని, విద్యార్థులుగా స్త్రీ పురుష సమానత్వాన్ని అర్థం చేసుకుంటూ, పరస్పర గౌరవంతో సహృద్భావంతో మెలగాలని,మంచి ఆరోగ్యకరమైన సమాజంలోకి పయనించే విధంగా ఉపాధ్యాయుల కృషి చేస్తున్న విషయాన్ని గుర్తు చేస్తూ అవసరమైన సందర్భంలో న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించి న్యాయం పొందచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తోట నరసింహారావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి వేమిరెడ్డి నాగలక్ష్మి, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి నృసింహుని సన్నిధిలో ఎమ్మెల్సీ లు



ధర్మపురి జులై 17(వుదయం విలేకరి): ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానమునకు గురువారం ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దంపతులు,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ స్వామివారిని దర్శించు కోవడానికి రాగావీరికి దేవస్థానం పక్షాన మేల తాళాలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన, అనుబంద ఆలయాల్లో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి దేవస్థానం పక్షాన దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ వారికి స్వామివారి శేష వస్త్రం ప్రసాదం, చిత్రపటం అందించిగా అర్చకులు ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, సభ్యులు దేవస్థానం వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హలో వికలాంగు చలో జగిత్యాల

**-27 న వికలాంగుల మహాగర్జన.**
**-జగిత్యాలకు మందకృష్ణ మాదిగ రాక..**
**-ఎంఎస్పీ ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగలి**



కోరుట్ల జూలై 17 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మారంపల్లి వినోద్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల తో సమావేశం నిర్వహించారు ఈసమావేశానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగుల పెన్షన్ 6 వేలకు కు పెంచుతానని అన్నారు వికలాంగులకు ప్రస్తుతం 4 వేల రూపాయలు ఇస్తున్నారు ఏఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలని పేర్కొ న్నారు ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4 శాతం ఉద్యోగాల భర్తీ చేయాలని వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10లోపు సవరించాలని ఎస్ఆర్డిజిఓ ను తక్షణమే అమలు పరచాలని డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4శాతం రిజర్వేషన్ కల్పించాలని క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఆగస్టు 13న హైదరాబాద్ లో ఆసరా పెన్షన్లు పెంపు కొరకు వికలాంగుల మహా గర్జన విజయ వంతం చేయడానికి ఈనెల 27న జగిత్యాల లో సన్నాహక సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు జిల్లా సీనియర్ నాయకులు లక్ష్మీరాజం మాట్లాడుతూ వికలాంగులకు ఆహ్వానం తెలుపుతూ జగిత్యాలలో జరుగు సన్నాహక సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రానున్నట్లు ప్రతి గ్రామంలో వికలాంగులు సన్నాహక సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు కాశవత్తుల లక్ష్మీరాజం కంటే రాజ్యం న్యావనంది కోనయ్య వెలిచాల వెంకటి మామిడిపల్లి రంజిత్ బావు నారాయణ నల్ల రాజ్యం నోముల రాజరెడ్డి బొంగుమని వర్ధన్ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యార్థుల ఆరోగ్య పరిశీలన.

**-జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**





జగిత్యాల జూలై 17 (వుదయం ప్రతినిధి) మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల విద్యార్థినుల ఆరోగ్యంపై కలెక్టర్ బి సత్యప్రసాద్ గురువారం పరిశీలించారు జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఐదుగురు చిన్నారులు అస్వస్థతకు గురయ్యారన్న విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు విద్యార్థినుల ఆరోగ్యంపై డాక్టర్లతో మాట్లాడిన అనంతరం చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారికి ఎలాంటి అపాయం లేదని ఆరోగ్యంగా ఉన్నారని కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు పిల్లలు పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేయాలని అధికారులకు సూచించారు ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్ సూపరింటెంట్ డాక్టర్ కృష్ణమూర్తి ఆర్ఎంఓ డాక్టర్ సుమన్ రావు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా తీజ్ పండుగ ఉత్సవాలు.

**-సొసైటీ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గుగులోత్, మాజీ ఎంపీపీ, మాజీ ఏఎంసీ చైర్మన్.**





ఖానాపురం జూలై 17 (వుదయం ప్రతినిధి):బంజారా సోదరీ సోదరీమణుల తీజ్ పండుగ సందర్భంగా బంజారా కులస్తులతో కలిసి సొసైటీ పర్సన్ ఇన్చార్జ్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ శాంతి దంపతులు, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ బంజారా కులస్తులతో కలిసి తీజ్ పండుగలో పాల్గొన్నారు. మండలంలోని బుధరావుపేట శివారు అయినపల్లిలోని సొసైటీ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గుగులోత్ దంపతులు, కొత్తూరు, బాలుతాండలోని మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లంబాడ కులస్తులతో కలిసి సాంప్రదాయ బద్దంగా వస్తున్న తీజ్ పండుగలో పాల్గొని గత తొమ్మిది రోజుల నుంచి లంబాడ కులస్తులు నిష్ఠగా కాపాడుకుంటా వస్తున్న గోధుమ బుట్టలను నెత్తిన పెట్టుకొని లంబాడి కులస్తులతో కలిసి నృత్యాలు చేసి ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. అనంతరం గోధుమ గుట్టలను ఆయా గ్రామాల చెరువులలో వాగులలో కాలువలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బందారపు శ్రీనివాస్ గౌడ్, సొసైటీ పర్సన్ మెంబర్ ఆబోతు అశోక్, లంబాడ కులస్తులు మంగ్యానాయక్, బోడ వెంకన్న, రాము, బాలు, గోపియా, రంజాన్, గూగులోతు రాంజీనాయక్, గూగులోత్ లక్ష్మణ్ నాయక్, గుగులోతు బాలునాయక్, గుగులోతు నిమ్మ నాయక్, భుక్య సోమ్లానాయక్, వెంకన్న, వాంకుడోత్ రాజు , మూడు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కలికోట తండాలో తీజ్ వేడుకలు.

**-భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు**



కోరుట్ల జూలై 17 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం కలికోట తండాలో గురువారం నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చేన్నమనేని వికాస్ రావు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వేములవాడ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కోడి పెల్లి గోపాల్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు భద్రి సత్యం గాంధారి శ్రీనివాస్ ఎడమల వినోద్ రెడ్డి కథలాపూర్ మహేష్ నారెడ్ల రవి కాసోజి ప్రతాప్ ఆర్ఎస్ శివ రామ్ సింగ్ జలంధర్ నరేష్ నారాయణ ప్రసాద్ రాజేష్ ప్రవీణ్ సునీల్ శ్రీను కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



జయశంకర్ భూపాలపల్లి జులై 17(వుదయం ప్రతినిధి) అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకున్నట్టు మహాదేవపూర్ ఎస్సై కే పవన్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు తన సిబ్బందితో యుక్తంగా బొమ్మ పూర్ ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీలను చేపడుతుండగా కుదురుపల్లి గోదావరి నుండి వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఆపి ఇసుక తరలించే అనుమతులకు పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

# పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడి

**-పోలీసుల అదుపులో 7 గురు 3670 రూపాయలు స్వాధీనం**

కోరుట్ల జూలై 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగులపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సిసిఎస్ పోలీసులు దాడి చేశారు పేకాట ఆడుతున్న 7 గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 3670 రూపాయలు 7 మొబైల్ ఫోన్స్ 7 బైక్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని కోరుట్ల పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాలతో అక్రమ అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు ఈ దాడిలో సిసిఎస్ ఎస్ఐ రాజు కానిస్టేబుల్స్ వినోద్ రమేశ్ కమలాకర్ సాజిద్ పాల్గొన్నారు

# ఆవోపా ఆధ్వర్యంలో ఆషాఢమాసం తీర్థాలు



లక్షెట్టిపేట జూలై 17 (వుదయం ప్రతినిధి): అవోపా లక్షెట్టిపేట్ యూనిట్ ఆధ్వర్యంలో కిషన్ రావు పేట శ్రీ నాగపెల్లి లక్ష్మి నరసింహ స్వామీ ఆలయ ఆవరణలో ఆషాడమాస పోచమ్మ తీర్థాలు నిర్వహించారు. ఇందులో భాగంగా లలలితా సహస్ర పారాయణం, విష్ణు సహస్ర పారాయణం, పోచమ్మ తల్లి, లక్ష్మి నరసింహ స్వామీ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆవోపా ప్రధాన కార్యదర్శి సిరిపురం శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు గుండా ప్రభాకర్, పల్లెర్ల శ్రీహరి, జిల్లా అధ్యక్షులు వొజ్జల రాజమౌళి, టౌన్ అధ్యక్షులు కొత్త కిరణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్య దర్శి కొంజర్ల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి చింతల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి అక్కేనపల్లి రవీందర్, మహిళా సభ్యులు పావని, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలు నాగరాజు, రేవూరిలను కలిసిన టి డబ్ల్యూ జేఎఫ్ జిల్లా నూతన కమిటీ

**-జర్నలిస్టుల సంక్షేమానికి నావంతు సాయం అందిస్తా**
**- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**
**-విలువలు పెంపొందించేందుకు జర్నలిస్టులు పాటుపడాలి**
**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



హసన్ పర్తి, జులై 18(వుదయం ప్రతినిధి) : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) వరంగల్ జిల్లా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందించారు. ఈసందర్భంగా టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. తన పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సమాజంలో పడిపోతున్న విలువలు కాపాడడానికి జర్నలిస్టులు కృషి చేయాలన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేలను కలిసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్, కార్యదర్శి బొట్ల స్వామిదాసు, ఉపాధ్యక్షులు వెల్డి రాజేందర్, కరిమిల్ల దుర్గారావు, సహాయ కార్యదర్శులు బావండ్లపల్లి కిరణ్ కుమార్, రాంపెల్లి శ్రీనివాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. చారిత్రాత్మక నిర్ణయం

**-ధర్మపురిలో బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా..**
**-అభినందన సభలో పాల్గొన్న మంత్రి అడ్లూరి**





ధర్మపురి జులై 17(వుదయం విలేకరి): దేశంలో ఎక్కడలేని విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నిర్ణయం తీసుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మంత్రివర్గం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి కృతజ్ఞతగా గురువారం ధర్మపురి పట్టణంలోని ఎస్ హెచ్ గార్డెన్స్‌లో అభినందన సభ ఘనంగా నిర్వహించగా, ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ లు అద్దంకి దయాకర్, బల్మూరి. వెంకట్, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్,మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడ్లూరి.లక్ష్మణ్ మాట్లాడుతూ,దేశంలో ఎక్కడలేని విధంగా బీసీ లకి 42 శాతం రిజర్వేషన్లను అమలుచేందుకు నిర్ణయం తీసుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ అడ్రస్ లేకుండా పోయిందని, కార్యకర్తలు అడ్రస్ లేకుండా పోయారని,పార్టీలో ఆధిపత్య పోరు ఎక్కువైందని అధ్యక్ష పదవికోసం పోట్లాడుకోవడానికే వారికి సమయం సరిపోవడం లేదని,ప్రజల సమస్యల పట్ల పట్టింపేంలేదని విమర్శించారు. పదేళ్ల పాలనలో రైతుల సంక్షేమం కోసం చేసిన పనులేంటో చెప్పాల ని బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు.కేసీఆర్ కు బీసీ లపై ప్రేమ వుంటే బీసీ నాయకుణ్ణి పార్టీ అధ్యక్షుడిని చేయాలని సవాల్ చేశారు.ప్రజలు అన్ని గమనిస్తు న్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు.ఎన్నో కష్టాలను ఎదుర్కొని అధికారం లోకి వచ్చామని,కార్యకర్తలు, నాయకులు వ్యక్తిగత కోపాలతో అబద్ధపు ప్రచారాలు చేయవద్దని,ఇతర పార్టీ నాయకులు మన మధ్య ఐక్యతను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తారని అన్నారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ గోదావరి,కృష్ణ జలాలను ఆంధ్ర ప్రాంతానికి తరలించేందుకు కుట్ర చేసింది అప్పటి సిఎం కేసీఆర్ యేనని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆరోపించారు. కేటీఆర్ కు నీళ్లు, ప్రాజెక్టులు,అభివృద్ధిపై సరైన అవగాహన లేదని,సిఎం రేవంత్ రెడ్డిపై దుష్ప్రచా రాలు చేయడానికే తన కొడుకు కేటీఆర్ ను కేసీఆర్ వాడుకుంటున్నాడని ఎద్దేవా చేశారు.తెలంగాణ క్కులను,వాటాను,తెలంగాణకు తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.పిచ్చికూతలు కూయడం కేటీఆర్ కు రివాజుగా మారిందన్నారు.కేటీఆర్ తన తీరు మార్చుకోకపోతే తెలంగాణ ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు.సమగ్రమైన నీటి ప్రణాళికను రూపొందిం చేందుకు రెండు రాష్ట్రాలు, కేంద్రంతో కలసి నిర్ణయాలు తీసుకుంటున్నాయని అన్నారు. అబద్ధాలను ప్రచారం చేసే హక్కు ఎవరిచ్చారని కేటీఆర్ ను సూటిగా ప్రశ్నించారు.ఈ కార్యక్రమం లో ఏఐసిసి రాష్ట్ర నాయకులు అంజనీకుమార్, రుద్ర, కెరాజేష్, అనిల్ కుమార్, సంతోష్, నియోజకవర్గ నాయకులు సంగనభట్ల దినేష్,చిలుముల. లావణ్య లక్ష్మణ,వేముల.నాగలక్ష్మి రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, బాదినేని.రాజేందర్,జె. సుముఖ్, బుర్ర రాములు గౌడ్, వేములు శుభాష్, శైలెందర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, గడ్డం.భాస్కర్ రెడ్డి, సంగ. నరసింహులు, రాందేని. మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



జన్నారం, జూలై 17(వుదయం విలేకరి) ఎమ్మెల్యే పై అసత్యపు ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ మండల కాంగ్రెస్ నాయకులు పోలీసులను కోరారు.ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపై సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారాలు చేస్తున్న వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలంటూ జన్నారం మండలం కాంగ్రెస్ నాయకులు గురువారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్,మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు ఇసాక్, నాయకులు మామిడిపల్లి ఇందయ్య, మచ్చ శంకరయ్య, పాదం రాకేష్, ధూమల రమేష్, షాకీర్, సుధాకర్ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరాలి .

-మెజారిటీ సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానాలు గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు -పనిచేయాలితెలంగాణ అభివృద్ధి కేసీఆర్ వల్లే సాధ్యం
-మళ్లీ కెసిఆరే కావాలంటున్న ప్రజలు
-మన కృష్ణ ,గోదావరి నది జలాలను ఆంధ్రాకు ధారాదత్తం చేస్తున్న కాంగ్రెస్ -ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి
-బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలు -అయిపోయేంతవరకు అవిశ్రాంతంగా పనిచేయాలి
-మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి
-పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో
-నాగర్ కర్నూల్ నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలకు,పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే





నాగర్ కర్నూల్ జూలై 17 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు అని పార్టీ కార్యకర్తలందరూ ఐక్యమత్యంగా ఉండి ఎన్నికలకు సిద్ధం కావాలని నాగర్ కర్నూల్ మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి గారు పిలుపునిచ్చారు గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోనీ తీగల వెంకటస్వామి కన్వెన్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్,రాష్ట్ర నాయకులు నాగం శశిధర్ రెడ్డి ,మాజీ గ్రంధాలయ ఛైర్మన్ హన్మంత్ రావు,మాజీ మార్కెట్ ఛైర్మన్లు,మాజీ ఎంపీపీలు,జడ్పీటీసీలు,మాజీ పార్టీ అధ్యక్షులు,జనరల్ సెక్రటరీలు,రైతు బంధు అధ్యక్షులు, పిఎసిఎస్ అధ్యక్షులు,సర్పంచుల సంఘం అధ్యక్షులు,అన్నీ గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ. నాడు తెలంగాణ కోసం ప్రత్యేక ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు మన కేసీఆర్ గారు అనీ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అన్ని విధాలుగా మన రాష్ట్రాన్ని దేశంలోని అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తిమ్మాజిపేట, బిజినపల్లి, నాగర్ కర్నూల్, నాగర్ కర్నూలు మున్సిపాలిటీ, తెలకపల్లి తాడూరు మండలాల్లోని అన్ని గ్రామాల నుంచి ఒక్క మెసేజ్ తో తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులకు,కార్యకర్తలకు అభిమానులకు,బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా నమస్కారాలు తెలిపారు, నా కష్టసుఖాల్లో నా వెన్నంటే ఉండి నన్ను ప్రోత్సహిస్తున్న అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదములు నా రాజకీయ జీవితంలో కష్టసుఖాల్లో నాకు తోడ్పాటునందిస్తున్న వారిని నా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని మాట ఇస్తూ పార్టీలో ఉండి అడ్డదారులు తొక్కే అవకాశవాదులను కూడా గుర్తు పెట్టుకుంటానని తెలియజేశారు ఎవరి లెక్కలు వాళ్లకు అప్పజెప్పేందుకు మీరందరూ సహకరించాలని కోరుతూ స్థానిక ఎన్నికలకు సిద్ధం కావలసిన సందర్భం వచ్చింది. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండండి బీఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పని చేయాలి అధైర్యం వద్దు.. రానున్నది బీఆర్ఎస్ రాజ్యమే..కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే..సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎంత ఘోరంగా విఫలమైందో.. ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల్లో ఎండగట్టాలి.

గత సంవత్సరం కేంద్రం నుంచి గాని, రాష్ట్రం నుంచి గాని గ్రామాలకు ఒక్క పైసా ఇవ్వలేదు ఏం పని చేశారని కాంగ్రెస్, బీజేపీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడుగుతారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను వారు ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదు,అలాంటి పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి అవకాశమిస్తే అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందని సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే బీజేపీ నాయకులు ఎందుకు స్పందిస్తున్నారో అర్థం కావడం లేదు. బీజేపీ కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందే ఆ రెండు పార్టీలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది మీకు మీ కుటుంబాలందరికి నేను అండగా ఉంటా కాంగ్రెస్ పెట్టే అక్రమ కేసులకు అరాస్మెంట్లకు బిఆర్ఎస్ నాయకులం భయపడం మన నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో గులాబీ జెండా ఎగురవేద్దాం కాంగ్రెస్ బీజేపీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకరండీ ఇకనుంచి మన ఇలాకాలో కాంగ్రెస్ బీజేపీల కథలు నడవనివ్వం. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదు గ్రామాల్లో ఎలాంటి సభలు, సమావేశాలు పెట్టాలంటే పోలీసులు లేకుండా ఎమ్మెల్యేలు కానీ, మంత్రులు గాని కాంగ్రెస్ నేతలు సభలకు సమావేశాలకు రావడంలేదు బీఆర్ఎస్ హయాంలో 72 వేల కోట్ల రైతు బంధు ఇవ్వడం జరిగింది. 28 వేల కోట్ల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని ఏనాడు కూడా కేసీఆర్ ప్రచారాల ఆర్భాటం చేయలేదు. రేవంత్‌రెడ్డి మాత్రం ఏదీ చేయకుండానే ప్రకటనలకు పరిమితం అవుతున్నారు. ఎప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని కొందరు అధికారులు అతిగా వ్యవహరిస్తున్నారు

రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అతి చేసేవారు గుర్తుంచుకోవాలిమన ప్రభుత్వం నిధులు కేటాయించి నిర్మించిన వాటికే ప్రారంభోత్సవాలు చేస్తున్నారు పల్లె ప్రగతి పట్టణ ప్రగతి తో గ్రామాలు పట్టణాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాము కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాలను,గ్రామాలను గాలికొదిలేసింది అధికారులు ఎన్నికల్లో అతి చేస్తే మూల్యం చెల్లించక తప్పదు అధికారం కోసం అలవి కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటిని అమలు చేయడానికి అపసోపాలు పడుతుంది రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసిన ఘనత రేవంత్ సర్కార్‌కే దక్కుతుందిపూర్తి స్థాయిలో రైతు భరోసా, రుణమాఫీ అమలు కాకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా పేదల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలేదు పింఛన్ 4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, కల్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం, మహిళలకు రూ.2,500లు, యువతులకు స్కూటీలు ఏమయ్యాయి కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను, మోసపూరిత హామీలను ప్రతి కార్యకర్త ఎండగట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల తరుపున పోరాటం చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



జన్నారం, జూలై 17(వుదయం విలేకరి) ఎమ్మెల్యే పై అసత్యపు ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ మండల కాంగ్రెస్ నాయకులు పోలీసులను కోరారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపై సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారాలు చేస్తున్న వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలంటూ జన్నారం మండలం కాంగ్రెస్ నాయకులు గురువారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్,మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు ఇసాక్, నాయకులు మామిడిపల్లి ఇందయ్య, మచ్చ శంకరయ్య, పాదం రాకేష్, ధూమల రమేష్, షాకీర్, సుధాకర్ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ సీజనల్ పండుతో ఎన్నో లాభాలు..



అటువంటి వాటిల్లో నేరేడు పండ్లు ముఖ్యమైనవి. వీటిల్లో విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం..నేరేడు పండు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. నేరేడు పండులో విటమిన్ సి, బి12, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఖనిజాలు, ఫైబర్‌కు ఇవి మూలం. ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. నేరేడు పండ్లలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. నేరేడు పండ్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఈ పండ్లలో ఆంథోసైనిన్లు ఉంటాయి. ఇవి శరీరంలోని కణాలకు చాలా మంచివని నిపుణులు చెబుతారు. ఈ పండ్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. నేరేడు పండ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉండటం వల్ల, బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇవి సహాయపడతాయి. ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఫలితంగా, దీనిని తిన్న తర్వాత కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఇది అతిగా తినే అలవాటును నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఆరోగ్యకరమైన వ్యక్తి రోజులో దాదాపు 200 గ్రాముల వరకు నేరేడు పండ్లు తినవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# విలక్షణ నటుడు ఎస్వీ రంగారావు

తెలుగు సినీ చరిత్రలో ఒక ప్రత్యేక విలక్షణ నటులు ఎస్వీ రంగారావు. రంగారావు తన నటనలో ఆంగిక, వాచిక, ఆహార్య, సాత్వికా భినయాలు కలబోసిన నటుడు. సహజ నటుడిగా పేరు గాంచారు. పౌరాణిక, సాంఘిక, చారిత్రిక, ఐతిహాసిక పాత్రలు ఏవైనా వాటిల్లో పరకాయ ప్రవేశం చేసి, అందరి మన్ననలు పొందిన మహానటులు యస్వీఆర్. నవరసాలను అలవోకగా అవలీలగా పాత్రల ద్వారా ఒలికించిగల అతికొద్ది మంది నటుల్లో ఎస్వీఆర్ ది అగ్రస్థానం. ఎస్వీ రంగారావు కృష్ణా జిల్లా లోని నూజివీడులో, 1918 జూలై 3 వ తేదీన జన్మించారు. మద్రాసు హిందూ హైస్కూలులో తన పదిహేనవ ఏట మొదటి సారిగా నాటకంలో నటించారు. తన నటనకు అందరి నుంచి ప్రశంసలు రావడంతో ఆయనలో నటుడు కావాలన్న కోరికకు బీజం పడింది. తర్వాత పాఠశాలలో ఏ నాటకం వేసినా ఏదో ఒక పాత్రలో నటించేవారు. వక్తృత్వ పోటీల్లో పాల్గొనేవారు. క్రికెట్, వాలీబాల్, టెన్నిస్ క్రీడల్లోనూ ప్రవేశం ఉండేది. 1936 లో జరిగిన ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలలో రంగారావు బళ్ళారి రాఘవ, గోవిందరాజు సుబ్బారావు లాంటి ప్రఖ్యాత నటులను చూసి తాను కూడా ఎలాగైనా నటుడు అవ్వాలనుకున్నారు. మద్రాసులో ఎక్కడ తెలుగు నాటకాలు జరుగుతున్నా హాజరయ్యేవారు. అన్ని భాషల సినిమాలు శ్రద్ధగా చూసేవారు. వాటిని విశ్లేషించేవారు. ఇంటర్ పరీక్షకు 45 మంది హాజరయితే అందులో రంగారావు ఒక్కడే ఉత్తీర్ణుడు కావడం విశేషం. రంగారావు కు మాత్రం నటుడు కావాలనే కోరిక బలంగా ఉండేది. బాగా చదువుకుంటూనే నటనను కూడా వదిలి పెట్టలేదు. కాకినాడ లోని యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ లో చేరి ఎన్నో నాటకాల్లో పాల్గొన్నారు. ఆయనకు ఇక్కడ అంజలీదేవి, ఆదినారాయణ రావు, బి.ఎ.సుబ్బారావు, రేలంగి వంటి వారితో పరిచయం ఏర్పడింది. నాటకాల్లో రంగారావు అనేక వైవిధ్యమైన పాత్రలు పోషించారు. పీష్వా నారాయణరావు వధ నాటకంలో రంగారావు ఇరవై రెండేళ్ళ వయసులో అరవై ఏళ్ళ వృద్ధుని పాత్ర ధరించి మెప్పించారు. ఖిల్జీ రాజ్యపతనం నాటకంలో మాలిక్ కపూర్ పాత్రలో, స్ట్రీట్ సింగర్ నాటకంలో విలన్ పాత్ర మొదలైన పాత్రలు పోషించారు. రంగారావు కు ఇంగ్లీషు మీద కూడా పట్టు ఉండటంతో షేక్స్పియర్ నాటకాల్లోని సీజర్, ఆంటోనీ, షైలాక్ లాంటి పాత్రలు పోషించేవారు. నాటకాలు వేస్తూనే బి. ఎస్. సి పూర్తి చేశారు. మొదట బందరు లో తర్వాత విజయ నగరంలో ఫైర్ ఆఫీసరు గా పనిచేశారు. ఈ ఉద్యోగంలో రంగారావుకు పెద్దగా పని ఉండేది కాదు. కానీ ఉద్యోగ స్వభావ రీత్యా ఖాళీ సమయాల్లో నటించడానికి వీలులేదు. తాను కళకు దూరం అవుతున్నేనేమో నని భావించిన రంగారావు ఆ ఉద్యోగం నుంచి బయటకు వచ్చేశారు. ఆయన నటించిన మొట్టమొదటి చిత్రం 1946లో వచ్చిన వరూధిని అనే చిత్రం. తొలి సినిమాలో పాత్ర పోషించినందుకు గాను రూ.750 పారితోషికంగా అందుకున్నారు. ఎల్. వి. ప్రసాద్ దర్శకత్వంలో వచ్చిన మనదేశం, పి. పుల్లయ్య దర్శకత్వంలో వచ్చిన తిరుగుబాటు చిత్రంలో కూడా అంతగా ప్రాధాన్యం లేని పాత్రలే వచ్చాయి. అయినా రంగారావు నిరుత్సాహ పడకుండా మంచి అవకాశం కోసం ఎదురుచూడ సాగారు. నాగిరెడ్డి, చక్రపాణి కలిసి విజయా ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థను స్థాపించారు. ఈ సంస్థ తొలిసారిగా నిర్మించిన షావుకారు సినిమాలో సున్నపు రంగడు అనే కీలకమైన పాత్రను రంగారావు కిచ్చారు. ఈ సంస్థలో ప్రవేశించడం రంగారావు కెరీర్ కు గట్టి పునాది పడింది. తర్వాత అదే సంస్థ నిర్మించిన పాతాళ భైరవి (1951) సినిమాలో అతి ముఖ్యమైన మాంత్రికుడి పాత్రను రంగారావు కిచ్చారు. పరభాషా సినిమాలు కూడా ఎన్నో పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టాయి. హిందీ భాషలో ప్రవేశమున్న రంగారావు తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పుకున్నారు. భానుమతి దర్శక నిర్మాత వచ్చిన నాది ఆడజన్మే ఆధారంగా హిందీలో తీసిన మై భీ లడ్కీ హూ లాంటి హిందీ చిత్రాల్లో నటించారు. భూకైలాస్, మాయాబజార్ లాంటి కన్నడ చిత్రాలలోనూ, విదయాగలే ఎతిలే ఎతిలే, కవిత వంటి మలయాళ చిత్రాలలో కూడా నటించారు. నటసామ్రాట్, విశ్వనట చక్రవర్తి మొదలగు బిరుదులతో తెలుగు ప్రేక్షకులు ఆయన్ను గౌరవించారు. ఎస్వీయార్ నటించిన నర్తనశాల ఇండొనేషియా లోని జకార్తాలో ఆఫ్రో-ఆసియా అంతర్జాతీయ చిత్రోత్సవము?లో ప్రదర్శించ బడడమే కాకుండా కీచకపాత్రకు గాను ఎస్వీయార్ అప్పటి ఎన్నో చిత్రాల కథా నాయకులను వెనుకకు నెట్టి భారతదేశం నుంచి తొలి అంతర్జాతీయ ఉత్తమ నటుడుగా బహుమతి పొందారు. కొన్ని చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. ముఖ్యంగా ఆయన దర్శకత్వం వహించిన చదరంగం చిత్రానికి రెండో ఉత్తమ చిత్రంగా నంది పురస్కారం లభించింది. రెండో చిత్రం బాంధవ్యాలు ఉత్తమ చిత్రంగా నంది పురస్కారం అందుకున్నది. మొదటి సినిమా వైఫల్యం తర్వాత రంగారావు జంషెడ్పూర్ లో టాటా కంపెనీలో ఉద్యోగం లో చేరారు. ఇదే సమయంలో ఆయన మేనమామ బడేటి వెంకట రామయ్య, కోటేశ్వరమ్మ దంపతుల కుమార్తె లీలావతిని 1947 డిసెంబరు 27న వివాహం చేసుకున్నారు. వ్యక్తిగా రంగారావు చమత్కారి, సహృదయుడు. సినిమా సెట్స్ మీద గంభీరంగా ఉండేవారు. వ్యక్తిగత విషయాలు సహనటులతో చర్చించడానికి ఇష్టపడేవారు కాదు. ఆయన ఇష్టదైవం శివుడు. ప్రతిరోజూ శివపూజ చేసిన తర్వాత దినచర్య ప్రారంభించేవారు. యస్వీఆర్ ఒక వేదాంతి. ఆయన ఇంటి లైబ్రరీలో వివేకానందునికి సంబంధించిన పుస్తకాలు ఎన్నో ఉండేవి. తానే స్వయంగా కొన్ని రచనలు కూడా చేశారు. ప్రజాహిత సంస్థలకు లెక్కలేనన్ని విరాళాలు ఇచ్చారు. చైనాతో యుద్ధం వచ్చినపుడు ఏర్పాటు చేసిన సభలో పదివేల రూపాయలు విరాళం ఇచ్చారు. తర్వాత పాకిస్తాన్‌తో యుద్ధం వచ్చినపుడు కూడా ఎన్నో సభలు నిర్వహించి, మిగతా నటులతో కలసి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి, విరాళాలు సేకరించి, ఆ డబ్బును రక్షణ నిధికి ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో ఏలూరు, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, పాలకొల్లు, సామర్లకోట, పెనుగొండ, అనకాపల్లి లాంటి ఊర్లలో ఆయనకు సన్మానాలు జరిగాయి. జకార్తాలో పురస్కారం అందుకుని మద్రాసు వచ్చాక మద్రాసు సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ , ఆంధ్రా ఫిల్మ్ జర్నలిస్టు సంఘం , దక్షిణ భారత ఫిల్మ్ వాణిజ్య మండలి, మద్రాసు సినిమా ప్రేక్షక సంఘాలు ఘనంగా సన్మానించారు. అన్నై, శారద, నానుం ఒరుపెణ్, కర్పగం, నర్తనశాల సినిమాలకు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పారితోషికం స్వీకరించారు. విశ్వనటచక్రవర్తి, నటసార్వభౌమ, నటసింహ, నటశేఖర తదితర బిరుదులు పొందారు. రంగారావు దర్శకత్వం వహించిన మొదటి చిత్రం చదరంగం ద్వితీయ ఉత్తమ చిత్రంగా నంది అవార్డును, రెండవ చిత్రం బాంధవ్యాలు తొలి ఉత్తమ చిత్రంగా నంది అవార్డును గెలుచుకున్నాయి. నర్తనశాల చిత్రంలో నటనకు ఇండోనేషియా ఫిలిం ఫెస్టివల్లో ఉత్తమ నటుడి అవార్డు, అదే పాత్రకు రాష్ట్రపతి అవార్డు అందుకున్నాడు. 2013 లో భారత సినీ పరిశ్రమ వందేళ్ళ సందర్భంగా విడుదలయిన తపాళాబిళ్ళలలో ఒకటి ఎస్వీ రంగారావు మీద విడుదలయింది. రంగారావుకు తొలినాళ్ళలో మంచి పేరు తెచ్చిన షావుకారు చిత్రంలోని సున్నం రంగడి పాత్ర కోసం తన స్వగ్రామంలో కోడి రంగడు అనే రౌడీని మనసులో పెట్టుకుని అతని మాట తీరుని, ప్రవర్తనా విధానాన్ని అనుకరించారు. సంతానం చిత్రంలో ఆయన పోషించిన గుడ్డివాని పాత్ర కోసం కొన్నాళ్ళు పాటు అంధుల ప్రవర్తనను గమనించారు. మాంత్రికుడి పాత్ర కూడా తాను ఆంగ్ల నాటకాల్లో ధరించిన షైలాక్ పాత్రలను ఆధారంగా చేసుకుని మరింత రౌద్రరసాన్ని కలిపి తనదైన శైలిలో నటించారు. రంగారావు యుముడి పాత్ర పోషించిన సతీ సావిత్రి సినిమా మద్రాసులో జెమినీ స్టూడియోలో చిత్రీకరణ జరుగుతుండగా మద్రాసు పర్యటనకు వచ్చిన చైనా ప్రధాని చౌ ఎన్ లై ఈయన నటనను అభినందించారు. జులై 3, 2018న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఏలూరులో పన్నెండున్నర అడుగుల ఎత్తైన రంగారావు కంచు విగ్రహాన్ని ఆవిష్కరించారు. 1974 జూలై 18వ తేదీన మద్రాసులో కన్ను మూశారు.